సిబ్బందికి సూచనలు ఇస్తున్న జీఆర్‌పి లైన్ సిఐ కె.వెంకట్రావు

**జీఆర్‌పీ లైన్ సీఐ వెంకట్రావు**

పార్వతీపురంటౌన్: విధి నిర్వహణలో అంకిత భావం చూపాలని జీఆర్‌పీ లైన్ సీఐ కె.వెంకట్రావు అన్నారు. ఈ మేరకు బుధవారం జీఆర్‌పీ ఔట్‌పోస్టును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రయాణికుల రక్షణలో జీఆర్‌పీ ఎంతో కీలకమని విధుల్లో అప్రమత్తంగా ఉండి ప్రయాణికుల భద్రతపై మరింత దృష్టి సారించాలని కోరారు. రైల్వేస్టేషన్లలో దొంగతనాల నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్‌లను చేపట్టాలని ఆదేశించారు. రైళ్లలో ఎస్కార్ట్ డ్యూటీలు మరింత ముమ్మరం చేయాలని తెలిపారు. ప్రతి స్టేషన్‌లో పాత నేరస్తుల ఫొటోలు పెట్టి దొంగతనాల నియంత్రణకు మరిన్ని ప్రణాళికలు రూపొందించాలని సిబ్బందికి సూచించారు. ఆర్పీఎఫ్ సిబ్బంది సమన్వయంతో ఎస్కార్ట్ డ్యూటీలను చేస్తూ ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రత్నాకర్, జీఆర్‌పీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికం వైపు పయనించాలి



జెండాఊపి సైకిల్ యాత్రను ప్రారంబిస్తున్న మున్సిపల్ కమిషనర్ రామప్పలనాయుడు

పార్వతీపురంటౌన్: ఆధ్యాత్మికం వైపు అంతా పయనించాలని మున్సిపల్ కమిషనర్ రామప్పలనాయుడు సూచించారు. రాజస్తాన్‌లోని చారిత్రాత్మక, ఆధ్యాత్మిక ప్రదేశాల సందర్శనకు ఓంశాంతి ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్‌యాత్రను ఆయన బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓంశాంతి ప్రపంచశాంతితో పాటు భారత దేశ ఆధ్యాత్మిక సంస్కృతిని కాపాడుతుందన్నారు. ఓ శాంతిలో ఉన్న బ్రహ్మ కుమారీలు నేటిసమాజంలో మార్పుతో పాటు సమసమాజ స్థాపనలో భాగస్వామలవుతుండడం సంతోషదాయకమన్నారు. రామరాజ్య స్థాపనలో ఓంశాంతి సభ్యులతో పాటు దేశమంతా ముందుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఓంశాంతి నిర్వాహకులు జ్ఞానరత్నం తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు